COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : సెప్టెంబర్ 24, 2016.

# తుందుర్రు మెగా ఫుడ్ ప్రొసెసింగు పార్కు లైసెన్సు రద్దు చేయాలి.

ఆక్వా ఫుడ్ ప్రొసెసింగ్ పరిశ్రమ వల్ల కాలుష్యం రాదని ప్రజల ఇళ్ళల్లోని మురుగునీరువల్లే కాలుష్యం వస్తుందని ముఖ్యమంత్రి విశాఖ నుండి ప్రకటించడం వాస్తవ విరుద్దం. ప్రభుత్వం పరిశ్రమల పేరుతో పర్యావరణ సమస్యల్ని విస్మరించే వైఖరిని మానుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే వున్న రొయ్యల శుద్ధి చేసిన నీటిని పంట కాల్వలకు వదలటం వలన అవన్నీ కలుషితమవుతున్నాయి. ఆ కలుషిత నీరు నెల్లూరు జిల్లా ఇందుకూరు పేట మండలంలో దుర్గంధం వెదజల్లుతుంది. పశువులు రోగాలకు గురవుతున్నాయి. మత్స్య సంపద దెబ్బతిన్నది. కానీ ముఖ్యమంత్రి స్థాయిలో వాస్తవాలను కప్పిపుచ్చి ఇంటినుండి వచ్చే నీరే కాలుష్య కారణం అని రొయ్యల శుద్ధి నుండి వచ్చే నీరు కారణం కాదని వ్యాఖ్యలు చేయడం సరైందికాదు. భీమవరం ప్రాంతంలో తుందుర్రు గ్రామాల్లో ఏర్పాటుచేయ తలపెట్టిన మెగా ఆక్వా ఫుడ్ ప్రొసెసింగ్ పార్కు వల్ల ఆ ప్రాంతంలోని గొంతేరు డ్రెయిన్ పూర్తిగా కలుషితమవుతుంది. ఈ డ్రెయిన్‌పై ఆధారపడి అనేకమంది మత్స్యకార్మిక కుటుంబాలు బ్రతుకుతున్నాయి. ఈ డ్రెయిన్ ద్వారా సాగునీరు పొందుతున్న పొలాలకు అవకాశం లేకుండా పోతుంది. ఇటువంటి పరిశ్రమలను జనావాసాలకు దూరంగా, పంట కాలువలు నీరు కలుషితం కాకుండా ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి అవాస్తవాలతో చేసిన ప్రకటన రైతుల్లో ఆందోళనకు కారణం అయ్యింది. యనమలదుర్రు డ్రెయిన్ తణుకులోని పేపర్ మిల్లు ఇతర పరిశ్రమల వల్ల పూర్తిగా కలుషితం అయ్యింది. దీంతో దుర్గంధ పూరితమేగాక పశు, మత్స్య సంపద దెబ్బతిన్నది. ఈ అనుభవం నుండి "తుందుర్రు మెగా ఫుడ్ ప్రొసెసింగ్ పార్కు" అనుమతిని రద్దుచేయమని రైతులు, మత్స్య కారులు డిమాండ్ చేస్తున్నారు.

కనుక ప్రజాభిష్టం మేరకు ఫుడ్ పార్కు అనుమతిని రద్దు చేయాలని కోరుతున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి